క్లుప్తంగా

పార్టీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వెలిచాల రాజేందర్‌రావు, చిత్రంలో పొన్నం, ఆది శ్రీనివాస్

వేములవాడ : రాముడిని పూజిద్దాం... బీజేపీని ఈ ఎన్నికల్లో బొందపెడుదామంటూ కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్‌హాల్లో ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని బుధవారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అనుసరిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారన్నారు. బీజేపీ కేవలం మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

చల్లంగా చూడు పోచమ్మతల్లీ..



ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్‌లో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ తల్లికి ముదిరాజ్ సామాజిక కుటుంబాల వారు బోనాలు సమర్పించి చల్లంగా చూడు తల్లీ అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

బోనాల పండుగకొచ్చి తిరిగిరాని లోకాలకు..

- అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టిన బైక్
- యువకుడి దుర్మరణం



అభిలాశ్ (ఫైల్)

చందుర్తి : అమ్మమ్మ ఇంట్లో పోచమ్మ బోనాలకొచ్చి తిరిగి వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన కోనరావుపేట మండలం మామిడిపల్లిలో విషాదం నింపింది. మామిడిపల్లికి చెందిన సిందే అభిలాశ్(18) తల్లి పద్మతో కలిసి చందుర్తి మండలం జోగాపూర్ అనుబంధ గ్రామం గుడిపేటలో జరిగే పోచమ్మ బోనాల పండుగకు బుధవారం వచ్చారు. పొద్దంతా బోనాల పండుగ సంబరాల్లో పాల్గొన్నాడు. బంధువుల బైక్ తీసుకొని మర్రిగడ్డ వెళ్తుండగా జోగాపూర్ శివారులోని కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అభిలాశ్ వేములవాడ తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. తల్లి పద్మ రోదనలు అక్కడ ఉన్న వారి హృదయాలను కలిచివేసింది. యువకుని మరణవార్తతో బంధువులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడికి తల్లి పద్మ, చెల్లె శశాంక ఉన్నారు. తండ్రి ఏడేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు.

క్రీడలతో స్నేహభావం పెంపు

ముస్తాబాద్: క్రీడలతో యువత మధ్య స్నేహభావం పెంపొందుతుందని పోతుగల్ మాజీ సర్పంచ్ తన్నీరు గౌతంరావు అన్నారు. మండలంలోని పోతుగల్‌లో వరి చంద్రమోహన్ స్మారక జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ..చంద్రమోహన్ స్నేహితులు, యువకులు టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. 40 టీంలు పాల్గొంటున్న క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వరి వెంకటేశ్, కోల కృష్ణ, ఆది శేఖర్, కొడిముంజ శ్రీనివాస్, భానుచందర్, భరత్, వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై విచారణ

ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లలో వచ్చిన ఆరోపణలపై వేములవాడ ఎంపీవో శ్రీధర్ బుధవారం విచారణ చేపట్టారు. ఇంటి పన్నుల అసలు రశీదుల్లో ఉన్న నగదు, కార్బన్ రశీదుల్లో ఉన్న నగదు తేడాలపై విచారణ చేపట్టారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సమగ్ర విచారణ నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి నివేదించనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌చార్జి ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు, జూనియర్ అసిస్టెంట్ భిక్షపతి, బిల్‌కలెక్టర్ నరేశ్ తదితరులున్నారు.

ఆలయంలో పూజలు

సిరిసిల్లటౌన్/కల్చరల్: కాళభైరవుడికి ప్రీతికరమైన చైత్ర బహుళ కాళాష్టమి సందర్భంగా సిరిసిల్లలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీనగర్ అభయాంజనేయ రుక్మిణీ విఠలేశ్వరస్వామి ఆలయంలో వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాన్న ప్రసాద వితరణ చేశారు. కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ, ఆలయ అధ్యక్షుడు వడ్లకొండ ఆనందం, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, మాజీ కౌన్సిలర్ పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కులు సాధ్యం

- మేడే వేడుకల్లో కార్మిక నాయకులు
- ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం



తంగళ్లపల్లిలో జెండా ఎగురవేస్తున్న కార్మిక సంఘం నాయకులు

సిరిసిల్లటౌన్: పెత్తందార్ల పెట్టుబడి వ్యవస్థపై పోరాడితేనే కార్మికుల హక్కులు సాధిస్తామని వక్తలు స్పష్టంచేశారు. బుధవారం మేడే వేడుకలు సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ నేతృత్వంలో మేడే వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టీఎస్‌పీటీడీసీ చైర్మన్ ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. పలువురు కార్మికులను సన్మానించారు. బీవై నగర్ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కార్యాలయంలో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సిరిసిల్ల కార్మిక భవనం సీపీఐ కార్యాలయంపై జిల్లా కార్యదర్శి గుంటి వేణు జెండా ఎగురవేశారు. పెద్దబజార్‌లో హిందూ సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. ఏఐఎఫ్‌టీయూ న్యూ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం జెండాను ఎగురవేశారు. లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అక్కనపెల్లి భాస్కర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. నాయకులు జీఆర్జీరావు, గొట్టె శంకర్, శ్రీ నివాస్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సంఘటిత, అసంఘటిత కార్మికుల సంఘం, జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ..

అన్ని ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సీపీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు, ఆటపాటలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానం, కార్మిక వాడల్లోంచి వందలాది సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు మే డే వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, నాయకులు



సిరిసిల్ల టౌన్: ఏఐఎఫ్‌టీయూ న్యూ ఆధ్వర్యంలో మే డే ప్రదర్శన



ఎల్లారెడ్డిపేటలో ..



రుద్రంగి: జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

బీజేపీకి తగిన గుణపాఠం

కార్మిక వ్యతిరేక విధానాలతో చట్టాలను కుదించిన బీజేపీకి కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి. స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. నాయకులు మూశం రమేశ్, కోడం రమణ,మిట్టపల్లి రాజమౌళి, సిరిమల్ల సత్యం, మల్లేశం, రవి తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో ఘనంగా వేడుకలు

వేములవాడ, కోనరావుపేట, చందుర్తి, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి, రుద్రంగి, ముస్తాబాద్‌తో పాటు అన్ని మండలకేంద్రాలు, గ్రామాల్లో మేడే సందర్భంగా ఎర్రజెండా ఎగురవేసి సంబరాలు నిర్వహించారు. అన్ని పార్టీల కార్యాలయాల్లో జెండాలు ఎగుర వేశారు. హమాలీ సంఘం, తాపీ భవన నిర్మాణ, సీఐటీయూసీ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సంఘాలకార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



కోనరావుపేట: మల్కపేటలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ అరుణ



ఎల్లారెడ్డిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తోట ఆగయ్య, నాయకులు

కోనరావుపేట: మండలంలోని మల్కపేట, వెంకట్రావుపేట గ్రామాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ప్రచారం నిర్వహించారు. ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు ఓటు వేయాలని ఉపాధిహామీ కూలీలను కోరారు. ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, మాజీ సర్పంచ్ సంతోష్ తదితరులున్నారు. నిజామాబాద్‌లో వైస్ ఎంపీపీ సుమలత ఆధ్వర్యంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకురాళ్లు చీటి సంధ్య, నాయకులు నిషాని రవీందర్, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు కంచర్ల, మద్దిమల్లలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సెస్ డైరెక్టర్ మల్లేశం, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్, పార్టీ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవి, భగవంతం, లింబాద్రి, నాగరాజు, రాజు, యూత్ అధ్యక్షుడు దేవరాజు, జిల్లా నాయకులు హరీశ్, రవి, శ్రీనివాస్, దేన్యా, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్, చిప్పలపల్లి, నామాపూర్, గూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సామాజిక సంఘాలు, ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఎంపీపీ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, నాయకులు అక్కరాజు శ్రీనివాస్, విజయరామారావు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని 24 గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు కృష్ణహరి, నాయకులు పర్శరాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఆయన సతీమణి బోయినపల్లి మాధవి మండల కేంద్రంతోపాటు చీర్లవంచ, లక్ష్మీపూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మానస, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ సరస్వతి, మాజీ సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, నాయకులు మహేశ్, జవహర్ రెడ్డి, జక్కుల రవీందర్, కొండల్ రావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత క్రీడా శిక్షణను ప్రారంభిస్తున్న డీఎస్పీ నాగేంద్రచారి



కోనరావుపేటలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ చంద్రయ్య

- ఏఎస్పీ చంద్రయ్య

వేములవాడఅర్బన్/కోనరావుపేట(వేములవాడ)/ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు శిక్షణను వినియోగించుకోవాలని ఏఎస్పీ చంద్రయ్య కోరారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం వేములవాడ, కోనరావుపేటల్లో ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, పేయింటింగ్, అబాకస్, కరాటే, యోగా, ఆర్చరీ, డ్యాన్స్, మార్షల్‌ఆర్ట్స్, అథ్లెటిక్స్‌లలో మే 1 నుంచి 31 వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 14 ఏళ్ల పైబడిన బాలబాలికలు శిక్షణకు హాజరుకావాలని కోరారు. సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్సైలు అంజయ్య, ఆంజనేయులు, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన బాలబాలికలు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట : యోగాసనాలు వేస్తున్న సీఐ, ఎస్సై, విద్యార్థులు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఎల్లారెడ్డిపేటలోని పల్లె ప్రకృతివనంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఉచిత క్రీడాశిక్షణ శిబిరాన్ని సీఐ శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. శిబిరంలో రోజూ వాలీబాల్, కబడ్డీ, యోగాపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్సై రమాకాంత్, పీఈటీలు ప్రభాకర్, అనిల్, మనోహర్, బాపురెడ్డి, భరత్, సాగర్, నరేందర్, అరుణ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

బోయినపల్లి: ఎల్లమ్మ సిద్ధోగం వేడుకల్లో భాగంగా మండలంలోని బూర్గుపల్లి, వరదవెల్లి గ్రామాల్లోని ఎల్లమ్మ ఆలయాల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాయకులు సత్తినేని భాగ్యలత, మాధవ్, కొనుకటి లచ్చిరెడ్డి, స్వామి, నాగుల వసంత తదితరులు పాల్గొన్నారు. వరదవెల్లి ఎల్లమ్మ ఆలయంలో ఎంపీపీ వేణుగోపాల్ ప్రత్యేక పూజలు చేశారు. పలువురు నాయకులు తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



రుద్రంగి: ఓట్లు అభ్యర్థిస్తున్న రుద్రంగి మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, తదితరులు

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. నారాయణపూర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, రాజు, మోతే లక్ష్మారెడ్డి, మోదీన్, రాజం తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా కాంగ్రెస్ మండల నాయకులు మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ గట్ల మీనయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీఐ విజ్ఞాన్‌రావుకు పితృవియోగం

కోనరావుపేట: మండలకేంద్రానికి చెందిన సీఐ పాత్కాల విజ్ఞాన్‌రావు తండ్రి రామయ్య (85) బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. కుమారుడు విజ్ఞాన్‌రావు కరీంనగర్ రూరల్ సీఐగా పనిచేస్తున్నారు. కోనరావుపేటలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య నర్సవ్వ, కుమారుడు, నలుగురు కూతుళ్లు ఉన్నారు. పలువురు నాయకులు గ్రామస్తులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

పేదల మధ్య జన్మదిన వేడుకలు

వేములవాడ: వేములవాడకు చెందిన పల్లి అర్చన-ప్రవీణ్ దంపతులు తన కుమారుడి జన్మదిన వేడుకలను పేదల మధ్య జరుపుకున్నారు. మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో 250 మంది పేదలకు అన్నదానం చేశారు. ట్రస్ట్ ప్రతినిధులు మధు మహేశ్, పొలాస రాజేందర్, చల్లా సత్తయ్య, పసుల శ్రీనివాస్, కళా అశోక్, గొండ ప్రసాద్, గుమ్మడి కుమార్, మల్లికార్జున్, రాజు, సాయినాథ్, రఫీక్, సంతోష్‌లు తెలిపారు.

'పది'లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



కోనరావుపేట: కేక్ తినిపిస్తున్న ఉపాధ్యాయులు



ఎల్లారెడ్డిపేట: విద్యార్థులను అభినందిస్తున్న పోలీసులు

చందుర్తి : చందుర్తి మండలం మల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను వివేకానంద సేవా సమితి సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. టాపర్‌గా నిలిచిన శ్రీధర్ల శ్రీజ 9.5 జీపీఏ, అల్లం మనోజ్ఞ, శ్రీధర్ల లహరి 9.2 జీపీఏ, బుర్రి కావ్య, తుమ్మ సృజన్ 9.0 జీపీఏ సాధించగా వీరిని ఘనంగా సన్మానించారు. వివేకానంద సేవా సమితి సభ్యులు బొడ్డు కృష్ణ, లోకోజు సతీశ్ కుమార్, శ్రీనివాస్, దురిశెట్టి రాజు, లింగంపల్లి మధుసూదన్, గొల్లపల్లి సాయికృష్ణ, దివ్యసాగర్, మధు యాదవ్, శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కనగర్తి ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. కార్యదర్శి కవిత ఆధ్వర్యంలో అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, ఉపసర్పంచ్ వంగపెల్లి దేవరాజు, ప్రధానోపాధ్యాయుడు వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు 10,9.8 జీపీఏలు సాధించిన విద్యార్థులను బుధవారం సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎండీ లతీఫ్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు



కన్యకాపరమేశ్వరి పారాయణంలో పాల్గొన్న మహిళలు

సిరిసిల్ల: సిరిసిల్ల సాయినగర్‌లో బుధవారం వాసవీ కన్యకాపరమేశ్వరి పారాయణం నిర్వహించారు. వాసవీ మాత జయంతి వేడుకల్లో భాగంగా పారాయణ వేడుకలను అపార్ట్‌మెంట్‌లో నిర్వహించారు. సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం మహిళలు భారీగా పాల్గొని పారాయణం నిర్వహించారు. అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు కటుకం సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు నాయకుల చేరిక

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీ సీనియర్ నాయకుడు పందిర్ల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. గొల్లపల్లికి చెందిన తుక్కయ్యగారి నర్సారెడ్డి, పొన్నవేని రాజు, జోసకంటి శ్రీధర్‌తో పాటు 35 మంది పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు గెలుపునకు కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వీర్నపల్లి: పార్టీలో చేరిన వారితో కేకే మహేందర్‌రెడ్డి

వీర్నపల్లి : మండలంలోని భూక్యతండాకు చెందిన పలువురు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుగులోత్ లింగమూర్తి, జవహర్, లింబా, భూక్య దేవు, చైర్మన్ రాజు, శ్రీనివాస్, మోతిరామ్, శివరామ్, రాజు, గుగులోత్ దుర్గరాజు, మోహన్ ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, హరిలాల్, రాములు నాయక్, మదన్‌లాల్, శ్రీనివాస్, రవీందర్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలలతో పని చేయించిన వ్యక్తిపై కేసు

గంభీరావుపేట: కోళ్లఫారంలో బాలలతో పనులు చేయించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన రేణుకా టిప్రే దంపతులు మండలంలోని ముస్తఫానగర్‌లోని ఓ కోళ్లఫారంలో పనికి కుదిరారు. తమ పిల్లలను కూడా పనులు చేయాలని తుమ్మనపల్లి రాజేశ్ తమను బెదిరించి పిల్లలతో పనులు చేయిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బండి సంజయ్‌కు మద్దతుగా ప్రచారం



వేములవాడరూరల్: కుల సంఘాల నాయకులతో మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ



చందుర్తి: గుడిపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న అల్లాడి రమేశ్

వేములవాడరూరల్: కేంద్రంలో మరోసారి మోదీ ప్రభుత్వం రావాలంటే బీజేపీకి మద్దతిచ్చి బండి సంజయ్‌కి ఓటెయ్యాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ కోరారు. మండలంలోని నాగాయపల్లి, శాత్రాజుపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కుల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు పెద్దఎత్తున సభ్యులు మద్దతు పలికారు. కార్యక్రమంలో బీజేపీ మండల, జిల్లా నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రాచర్ల తిమ్మాపూర్, బాకూర్‌పల్లితండాలో బుధవారం ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నేవూరి దేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సమావేశంలో నాయకులు రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీను, దాసరి గణేశ్, కృష్ణహరి, బోడావత్ రవి, సత్యంరెడ్డి, పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని ధర్మారంలో బీజేపీ నాయకులు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. బూత్ అధ్యక్షుడు తిరుపతి, నాయకులు అభిషేక్, తిరుపతి, పాల్గొన్నారు.

చందుర్తి: పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేశ్ అన్నారు. మండలంలోని మల్యాల, గోస్కులపల్లె, గుడిపేటలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేశ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పోంశెట్టి రాకేశ్, జిల్లా నాయకులు కోల కిష్టస్వామి నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల కేంద్రంతో పాటు మద్దిమల్ల, బంజేరులో ఎమ్మార్పీఎస్, బీజేపీ దళిత మాదిగ గ్రామాల్లో ఇంటింటా బండి సంజయ్‌కు మద్దతుగా ప్రచారం చేశారను. ఎమ్మార్పీఎస్ నాయకులు ఖానాపురం లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: ఎస్సీ వర్గీకరణ అమలు బీజేపీతోనే సాధ్యమని, బీజేపీకి ఓటు వేసి ఎంపీగా బండి సంజయ్‌ను గెలిపించాలని ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాదిగ అన్నారు. ఆయన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా పోచమ్మబోనాలు

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని గుండన్నపల్లిలో బుధవారం పోచమ్మబోనాలు తీశారు. డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని వేడుకున్నారు.

బీజేపీలో పలువురు చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండి సంజయ్

తంగళ్లపల్లి: మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నులుగొండ శ్రీనివాస్ తంగళ్లపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీకి రాజీనామా చేయగా బుధవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నులుగొండ శ్రీనివాస్, జిందం సంతోష్ పార్టీలో చేరారు.

ఎల్లారెడ్డిపేట: మండలానికి చెందిన యాదవ సంఘం సభ్యులు ఎంపీ బండి సంజయ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేటకు చెందిన చెకూటి రాజు, అగ్రహారంకు చెందిన దేవయతో పాటు పలువురు సభ్యులు బీజేపీలో చేరారు.